


www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

గురువారం 20, నవంబర్ 2025 పేజీలు:4


# బీఆర్ఎస్‌లో తేలు కుట్టిన దొంగలు

- అవినీతిపరుల పేర్లను బయటపెట్టిన కల్వకుంట్ల కవిత
- నోరు మెదుపని అవినీతి తిమింగలాలు
- పాత ప్రాజెక్టులకు బొక్కలు పెట్టి పేరు మార్చుకోవడం సిగ్గుచేటు
- జీవోలు సరే మరి నిధులు ఎందుకు కేటాయించలేదు
- వనపర్తిలో రెండేళ్ల అభివృద్ధి పనులపై శ్వేత పత్రంకు మేము సిద్ధం
- పదేళ్ల మీ పాలనలో జరిగిన అభివృద్ధి పనులపై శ్వేత పత్రంతో చర్చకు రండి
- బహిరంగ సవాలు విసిరిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 19:**

బిఆర్ఎస్ పార్టీలో పెద్దపెద్ద అవినీతి తిమింగలాలు ఉన్నాయని స్వయాన కెసిఆర్ కూతురు కల్వకుంట్ల కవిత పేర్లు బయటపెట్టినా ఇప్పటి వరకు తేలు కుట్టిన దొంగల్లాగా ఏ ఒక్కరు కూడా నోరు మెదపలేదని అలాంటి అవినీతి తిమింగలాలు నేడు ప్రజల మధ్యన నీతులు వల్లించడం మిగతా 2లో..







ట్రాన్స్‌ఫార్మర్‌లో అగ్నిప్రమాదం

# అరెకరం వరిపొలం దగ్ధం!

- రాయపర్తిలో రైతుకు తీవ్ర నష్టం
- ప్రభుత్వం బాధిత అన్నదాతను ఆదుకోవాలని డిమాండ్

**రాయపర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/మచ్చా శ్రావణ్)-నవంబర్ 19:**

రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ఓ రైతుకు చెందిన వ్యవసాయ పొలంలో బుధవారం అగ్నిప్రమాదం సంభవించింది. పొలం పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఫీజు కొట్టివేయడంతో ఒక్కసారిగా నిప్పులు చెలరేగి, కోతకు వచ్చిన దశలో ఉన్న సుమారు అరెకరం వరి పొలం కాలి బూడిదైంది రాయపర్తికి చెందిన రైతు మహమ్మద్ రహీముద్దీన్ తన పొలంలో వరి పంటను మిగతా 2లో..



# ఘనంగా రాచాల జన్మదిన వేడుకలు

2



# విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమీక్ష

- దేవరుప్పలలో విద్యుత్ అంతరాయాలు, లో-వోల్టేజ్ సమస్య, పంట సేద్యానికి విద్యుత్ సరఫరాపై విస్తృత చర్చ

**పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 19:**

జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరుప్పుల మండలానికి చెందిన విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి. ఈ సమావేశంలో మండల వ్యాప్తంగా ఉన్న విద్యుత్ సరఫరా సమస్యలు, లోపాలు, మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణపై విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాలు, లో-వోల్టేజ్ సమస్యలు, పంట సేద్యానికి అవసరమైన విద్యుత్ అందుబాటు, గ్రామాల్లో పురాతనమైన విద్యుత్ స్తంభాలు-వైర్లు మార్పిడి వంటి అంశాలపై ఎమ్మెల్యే అధికారులు నుంచి మిగతా 2లో..

నేటి ఫోకస్ న్యూస్



## విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు తీసుకున్నారు. ప్రతి గ్రామానికి ప్రాధాన్యత క్రమం ప్రకారం పని ప్రణాళిక సిద్ధం చేసి తక్షణమే అమలులో పెట్టాలని వారు ఆదేశించారు. ఇటీవల వరుసగా వచ్చిన ఫిర్యాదులను ఉదహరిస్తూ, విద్యుత్ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించకపోతే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వం ప్రధాన కర్తవ్యం అని, అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న కొత్త కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్ అప్‌గ్రేడేషన్, ఎక్కడైనా ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను తొందరగా మార్చివేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు యాసంగి సాగుకు ఎలాంటి అంతరాయం లేకుండా కరెంటు కోత లేకుండా ఉండాలని నాణ్యమైన కరెంటు అందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో విద్యుత్ అధికారులు, దేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, సంబంధిత ఏఈలు, డీఈలు, లైన్‌మెన్లు పాల్గొన్నారు.



## ట్రాన్స్‌ఫార్మర్‌తో అగ్నిప్రమాదం అరెకరం వరిపొలం దగ్ధం!

(మొదటి పేజీ తరువాయి)

సాగు చేశారు. పంట పూర్తిగా కోతకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో, పొలంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఫేజు వద్ద సాంకేతిక లోపం తలెత్తి మంటలు ఎగిసిపడ్డాయి అగ్నిప్రమాదం కారణంగా అరెకరం విస్తీర్ణంలోని వరి పంట పూర్తిగా దగ్ధమైంది మంటలు వ్యాపిస్తున్న విషయాన్ని స్థానిక రైతులు వెంటనే గమనించారు వారు త్వరగా స్పందించి, మంటలను ఆర్పేయడంతో పక్క పొలాలకు మంటలు వ్యాపించకుండా పెను ప్రమాదం తప్పింది ఈ ప్రమాదంలో లక్షలాది రూపాయల పంట నష్టం వాటిల్లినట్లు రైతు రహీముద్దీన్ వాపోయారు సంఘటన స్థలానికి చేరుకున్న ఇతర రైతులు, వ్యవసాయానికి తీరని నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ లోపం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని, పంట కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన బాధిత రైతు కుటుంబాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక రైతులు ముక్తకంఠంతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.









# ఘనంగా రాచాల జన్మదిన వేడుకలు

- భారీగా హాజరైన అభిమానులు
- విజయవంతమైన రక్తదాన శిబిరం

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 19:

బిసి పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు.బుధవారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని పెబ్బేరు పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో నిస్వార్థ ఆర్గనైజేషన్, రాచాల యుగంధర్ గౌడ్ బీసీ పొలిటికల్ జెఏసి సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.రక్తదాన శిబిరంలో రాచాల అభిమానులు యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని 114 యూనిట్లు రక్తదానం చేశారు. జిల్లా వ్యాప్తంగా యువత మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి రాచాల యుగంధర్ గౌడ్‌కు శాలువాలతో సన్మానించి పూల మాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా అభిమానులను ఉద్దేశించి రాచాల మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఏసి సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని, భావితరాల భవిష్యత్ కోసం అనునిత్యం కృషి చేస్తానన్నారు.పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా రాకెట్ స్పీడుతో వాలిపోతానని, సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేయడమే తన లక్ష్యమన్నారు. అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడ నిలబడి పోరాటం చేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.ప్రజల మద్దతుతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని ఏదో ఒక నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు మరింత సేవ చేస్తామని స్పష్టం చేశారు. స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి తనను ఆశీర్వదించిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిస్వార్థ ఆర్గనైజేషన్ సిబ్బందిని నిర్వాహకులు సన్మానించారు. అంతకుముందు ఆయన స్వగ్రామం వడ్డెవాట గ్రామంలో తల్లి నాగేంద్రమ్మ ఆశీర్వాదం తీసుకుని అనంతరం బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిస్వార్థ ఆర్గనైజేషన్ సిబ్బందితో పాటు నిర్వాహకులు వివి గౌడ్, రాఘవేందర్, దేవర శివ, అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, ధర్మేంద్ర సాగర్, బత్తుల జితేందర్, సూగూరు రాజశేఖర్, సితార వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్, రంగస్వామి వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో తేలు కుట్టిన దొంగలు

(మొదటి పేజీ తరువాయి)

సిగ్గుచేటని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మండిపడ్డారు. బుధవారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులకు నేడు కొందరు నాయకులు అక్కడక్కడ బొక్కలు పెట్టి తామే సాగునీరు అందించామని గొప్పలు చెప్పుకుంటూ వారి పేర్లను మార్చుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు సముచిత స్థానం కల్పించి గౌరవించిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. ప్రజాకవి గద్దర్, అందెశ్రీ లాంటి మహానుభావులకు ప్రభుత్వపరమైన గౌరవ మర్యాదలను అందిస్తూ వారి కీర్తిని నలు దిక్కుల చాటిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కళాకారులను కష్టాలకు గురిచేసి కేవలం ఆట బొమ్మలుగా మార్చారని ఆయన అన్నారు.నాటి నుంచి నేటి వరకు తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి



నిర్మించి ఇచ్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కంటోన్మెంట్ ఎన్నికలైన, జూబ్లీహిల్స్ ఎన్నికలైనా కాంగ్రెస్ పార్టీనే విజయం సాధించిందన్నారు.కాంగ్రెస్ పార్టీ గెలిస్తే బుల్డోజర్ పాలన జరుగుతుందని ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని మొన్నటి ఎన్నికలు నిరూపించాయని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తుందని నిరుపేదలం దరికి ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళల ఉచిత బస్సు సౌకర్యం, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, విద్యార్థులకు 42 శాతం మెస్ చార్జీలు, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం లాంటి అనేక పథకాలు చేపట్టి నిరుపేదలకు అండదండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాడు ఈ నియోజకవర్గానికి పెద్ద జీతగాడిలా పనిచేస్తానని చెప్పానని నేటికీ అదే తరహాలో పనిచేస్తున్నానని ఎక్కడైనా ఏదైనా లోపం ఉన్న తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలని ఏదైనా బంధు ప్రీతితో వేరే వాళ్లకు అవకాశం కలిపిస్తే వారు అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారే తప్ప వారి వల్ల జరిగేదేమీ ఉండదని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి రామకృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, శంకర్ నాయక్, తిరుపతయ్య, పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమయ పాలన పాటించని వార్డెన్ల పైన చర్యలు తీసుకోవాలి

## ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుండ్ల రాకేష్




మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు నవంబర్ 19

హాస్టల్స్ హాజరు కాకున్న వచ్చినట్లు నమోదు సమయ పాలన పాటించని వార్డెన్ల పైన చర్యలు తీసుకోవాలి ఎస్.ఎఫ్.ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుండ్ల రాకేష్ అన్నారు. బుధవారం బయ్యారం మండలంలోని సంక్షేమ హాస్టల వార్డెన్ ల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుండ్ల రాకేష్ డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ బయ్యారం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... వార్డెన్లు సమయపాలన పాటించకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాను తెలిపారు. వార్డెన్ సమయానికి హాస్టల్ కి వెళ్లకుండా,విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వార్డెన్ లో స్థానికంగా మండల కేంద్రంలో ఉండాలని అధికారులు చెబుతున్న, వార్డెన్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అప్ అండ్ డౌన్ చేస్తున్నారని తెలియజేసారు. మండల కేంద్రంలోని హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం పెట్టకపోవడం వల్ల, విద్యార్థులకు నాణ్యమైన భోజన వండడం లేదని తెలియజేశారు.. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమయపాలన పాటించని వార్డెన్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బయ్యారం మండల కార్యదర్శి నిఖిల్,మండల నాయకులు వినయ్, గణేష్, కార్తీక్, పూజేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ నగర్ డివిజన్ 130 సురారంకాలని ఓం జెండా వద్ద గల చిరకాల డ్రైనేజీ సమస్య

ఫోకస్ న్యూస్ : బామని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 19



సమస్యకు పరిష్కారం కోసం యంపి పండ్ నుండి 99 లక్షల శాక్షన్ చేసిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్. డివిజన్ నాయకులు మారి గణేష్, బైండ్ల రాము, అంగిడి మల్లేష్, భీమరాజు, పులి బలరాం, రాచకొండ రాజు, మంద మహేష్ హైదరాబాద్ వాటర్ వర్క్స్ యండి శ్రీ అశోక్ రెడ్డి , యంపి శాంక్షన్ లెటర్ ను ప్రధాన కార్యాలయం ఖైరతాబాద్ నందు యండి పిఏ కు ఇవ్వడం జరిగింది.వెంటనే పనులు చేపట్టాలని కోరడమైనది. పై సమస్య వల్ల కాలనీ ప్రజలు, స్కూల్ పిల్లలు, విధులకు వెళ్లే మహిళలు రోడ్డు పై పారే డ్రైనేజీ వాటర్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు, కావున దయచేసి వెంటనే పనులు చేపట్టాలని కోరడమైనది.

# డాక్యుమెంట్ రైటర్స్ పై విమర్శలు చేయడం న్యాయవాదికి తగదు



**-న్యాయవాద వృత్తిలో ఉంటూ మీరే తప్పుల తడకల డాక్యుమెంట్లు చేస్తున్నారు.**

**-దస్తావేజు లేఖరుల సంఘం ఆక్షేపణ.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తిలో దస్తావేజు డాక్యుమెంట్ రైటర్స్ కాపీ పేస్ట్ చేస్తూ లీగల్ గా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ తయారు చేయడం లేదని వనపర్తికి చెందిన ఓ ప్రముఖ న్యాయవాది తమపై విమర్శలు చేయడం సరికాదని డాక్యుమెంట్ రైటర్స్ సంఘం తీవ్రంగా ఆక్షేపించింది. తెలంగాణ రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్, జిల్లా అధ్యక్షులు సంద రమేష్ ల నేతృత్వంలో బుధవారం సమావేశమై పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తిలో ఓ పేరున్న న్యాయవాది పట్ల తమకు ఎంతో గౌరవం ఉందని కానీ తాము డాక్యుమెంట్ రైటర్స్ వృత్తిని నమ్ముకుని జీవనం వెళ్ళదీస్తుంటే సదరు న్యాయవాది మాత్రం న్యాయవాద వృత్తితో పాటు డాక్యుమెంట్ రైటర్స్ గా కొనసాగుతూ తన ఇంట్లోనే అధిక డబ్బులకు డాక్యుమెంట్స్ తయారుచేసి డబ్బులు సంపాదిస్తున్నాడని ఆరోపించారు. తాము మాత్రం డాక్యుమెంట్ రైటర్స్ వృత్తిపై ఆధారపడి జీవిస్తుంటే అది జీర్ణించుకోలేని న్యాయవాది తమ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ విమర్శించడం సరికాదన్నారు. కార్యక్రమంలో కాటమోని కృష్ణ గౌడ్, ఆదిల్, శివ, జయ రాములు, మన్యంకొండ, సురేష్, ఉందే కోటి మహేష్, మన్నెంకొండ సాగర్, గణేష్, మణి వర్ధన్, ఎడవల్లి రమేష్, కరుణాకర్, రవి నాయక్, మహేష్ యాదవ్, శ్రీకాంత్, సిద్ధార్థ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 19



సదాశివపేట మండలంలో ని పెద్దా పూర్ గ్రామానికి చెందిన %దీ=వా% పార్టి సీనియర్ నాయకులు ప్రభాకర్ భార్య ఇటీవల మృతి చెందడం తో విషయం తెలుసుకున్న గౌరవ సంగారెడ్డి శాసనసభ్యులు శ్రీ చింత ప్రభాకర్ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ మీకు అండగా ఉంటది దిగులు చెందకుంట ఉండాలని ప్రభాకర్ ధైర్యం చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తెలియ జేయడం జరిగింది. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అమరేందర్ రెడ్డి మండల యువత అధ్యక్షులు నరేష్ గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బేగరి సుధాకర్ గ్రామ మాజీ ఎంపిటిసి రాములు గ్రామ మాజీ సర్పంచులు బోయిని శ్రీనివాస్ రాదేశంపంతులు ఆంజయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు సామెల్ బాలరాజ్ గౌడ్ టి షార్ట్ ప్రభూ మొగులయ్య బుచ్చయ్య రాజ మల్లయ్య నాయకులు వెంట ఉన్నారు



## ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం పాటుపడాలి

**-ఘనంగా మాజీ ప్రధాని ఇందిర గాంధీ జయంతి వేడుకలు.**

**-ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన చిన్నారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం పాటుపడాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. ఆమె జయంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా పార్కులో గల ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ 19 నవంబర్ 1917న జన్మించారని చెప్పారు. నాడు ఆమె ప్రవేశపెట్టిన సంస్కరణలు ఇప్పుడు భారతదేశ అభ్యున్నతికి ఎంతో దోహదం చేస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ యాదయ్య, డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, ప్రభుత్వ న్యాయవాది కిరణ్ కుమార్, ఖమర్ మియా, జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు సమద్, అక్తర్, బాబా, పెంటన్న యాదవ్, సహదేవ్ యాదవ్, కోళ్ల వెంకటేష్, హనీష్, గడ్డం వినోద్ యాదవ్, జానంపేట నాగరాజు, సురేష్ గౌడ్, పెద్దకోటయ్య, పెండెం మన్యం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకు ప్రాణాలర్పించిన వీర వనిత ఇందిరా గాంధీ

**-ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

**-వనపర్తిలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ప్రజా సేవ కోసం ప్రాణాలర్పించిన వీర వనిత ఇందిరా గాంధీ అని ఎమ్మెల్యే మేఘారెడ్డి కొనియాడారు. బుధవారం ఆమె జయంతిని పురస్కరించుకొని ఇందిరాపార్కులో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ ధీరశాలి అయిన ఇందిరాగాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని సూచించారు. దేశంలో హరిత విప్లవం తీసుకొచ్చి పంటల దిగుబడి పెంచి అన్నదాతల శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి ఇందిరాగాంధీ అని అన్నారు. బ్యాంకులను జాతీయ కరణ చేసి నిరుపేదలకు బ్యాంకు సేవలను అందుబాటులోకి తెచ్చారన్నారు. గరీబి హటావో అని నినదించి సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భూమిలేని నిరుపేదలకు సాగు భూమిని అందించి నిరుపేదల అభ్యున్నతికి పాటు పడ్డారని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షులు చందర్, బ్రహ్మం చారి తదితరులు పాల్గొన్నారు.



## గిద్దెరాజు మరణం బీజేపీ పార్టీకి తీరని లోటు

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ నవంబర్ 19

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గిద్దెరాజు మరణం పార్టీకి తీరని లోటని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ పేర్కొన్నారు.గిద్దెరాజు మృతదేహానికి బీజేపీ జెండా వేసి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గిద్దెరాజు గత 30 సంవత్సరాలనుండి పార్టీకి ఎనలేని సేవలు చేశారణి ఇతర పార్టీల వైపు చూడకుండా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చివరివరకుబీజేపీ లోనే పనిచేషారాణి పేర్కొన్నారు. వారి మరణం పార్టీకి తీరని లోటని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని భగవంతుడు కలిగించాలని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ,జిల్లా ఉపాధక్షులు ప్రతాపరెడ్డి, గుమ్మడిదాల మాజీ మండల అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, రాజిరెడ్డి, యాదగిరి ,రాజేందరరెడ్డి, శంషాబాద్ రాజు , జిన్నారం గుమ్మడిదాల బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

## భర్త దాడితో భార్య మృతి?

### అనుమానస్పదంగా వివాహిత మృతి

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు 19

భర్త దాడి చేయడంవల్లే భార్య మృతి చెందిన ఘటన బుధవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై గొల్లమూడి ఉపేందర్ తెలిపిన వివరాల మేరకు... మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన శారదను పెద్ద వంగర మండల కేంద్రానికి చెందిన డొంక సామెల్ తోమూడేళ్ల క్రితం వివాహం జరగగా వారి వైవాహిక జీవితానికి గుర్తుగా ఒక పాప ఒక బాబు జన్మించారు. ఆమె బాలింత అవడంతో ఆరోగ్యం బాగా లేకపోవడం వలన ఆమె తండ్రి చిలుక సమ్మయ్య పెద్ద వంగరలోని తన ఇంటి వద్దనే ఉంచుకున్నాడు. గత మూడు రోజుల క్రితం శారద భర్త అయిన సామెల్ పెద్దవంగరకు వెళ్లి తన భార్యను తనతో పంపించాలని ఏం జరిగినా నాదే బాధ్యత అని తన మామతో గొడవపడి ఈనెల 17న రోజు అమ్మపురం తీసుకువెళ్లినాడు. మళ్లీ ఈనెల 18న సాయంత్రం 6 గంటలకు శారదను పెద్ద వంగరలో వదిలి అతను వెళ్ళిపోయాడు. అదే రోజు శారద తనకు కడుపునొప్పి వస్తుందని తెలుపగా, ఆమెను ఎంజీఎం హాస్పిటల్ కు తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందిన అనంతరం పెద్దవంగరకు తీసుకురాగా, మళ్ళీ మంగళవారం రాత్రి కడుపునొప్పి తీవ్రం కావడంతో శారదను తొర్రూర్ లోని నిర్మల హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో అక్కడినుండి ఎంజీఎం హాస్పిటల్ కు తీసుకపోయేసరికి శారద చనిపోయింది. శారదను ఆమె భర్త సామేలు కొట్టడం వల్లనే ఆమె చనిపోయిందేమోనని మాకు అనుమానం ఉన్నదని మృతురాలు తండ్రి సమ్మయ్య దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఘనంగా రాచాల జన్మదిన వేడుకలు

### -భారీగా హాజరైన అభిమానులు.
### -విజయవంతమైన రక్తదాన శిబిరం.



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. బుదవారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని పెబ్బేరు పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాలులో నిస్వార్థ ఆర్గనైజేషన్, రాచాల యుగంధర్ గౌడ్ బీసీ పొలిటికల్ జెఎసి సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరంలో రాచాల అభిమానులు యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని 114 యూనిట్లు రక్తదానం చేశారు. జిల్లా వ్యాప్తంగా యువత మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి రాచాల యుగందర్ గౌడ్ కు శాలువాలతో సన్మానించి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా అభిమానులను ఉద్దేశించి రాచాల మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఎసి సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని, భావితరాల భవిష్యత్ కోసం అనునిత్యం కృషి చేస్తానన్నారు. పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా రాకెట్ స్పీడుతో వాలిపోతానని, సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేయడమే తన లక్ష్యమన్నారు. అన్యాయం ఎక్కడ జరిగినా అక్కడ నిలబడి పోరాటం చేసి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.

ప్రజల మద్దతుతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని ఏదో ఒక నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు మరింత సేవ చేస్తామని స్పష్టం చేశారు. స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి తనను ఆశీర్వదించిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిస్వార్థ ఆర్గనైజేషన్ సిబ్బందిని నిర్వాహకులు సన్మానించారు.

అంతకుముందు ఆయన స్వగ్రామం వడ్డెవాట గ్రామంలో తల్లి నాగేంద్రమ్మ ఆశీర్వాదం తీసుకుని అనంతరం బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నిస్వార్థ ఆర్గనైజేషన్ సిబ్బందితో పాటు నిర్వాహకులు వివి గౌడ్, రాఘవేందర్, దేవర శివ, అంజన్న యాదవ్,మహేందర్ నాయుడు, ధర్మేంద్ర సాగర్, బత్తుల జితేందర్ , సూగూరు రాజశేఖర్, సితార వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గౌడ్,రంగస్వామి వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హిడ్మాను చంపి.. ఎన్‌కౌంటర్ అంటారా

### మావోయిస్టులపై దాడులను వెంటనే ఆపాలి
### సిపిఐ నేత కూనంనేని డిమాండ్

హైదరాబాద్,నవంబర్ 19(నేటి ఫోకస్ న్యూస్):

మావోయిస్టు అగ్ర నేత హిడ్మాను చంపి.. దాన్ని ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరిస్తున్నారని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. మావోయిస్టులపై జరుగుతున్న ఎన్‌కౌంటర్లను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ.. మావోయిస్టుల ఎన్‌కౌంటర్ల అంశంపై చర్చించేందుకు గురువారం నాడు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిడ్మా కోరితే ఆశ్రయం ఇచ్చే వాళ్లమని అన్నారు. అతన్ని తానే డీజీపీకి సరెండర్ చేయించేవాడిని అని పేర్కొన్నారు. హిడ్మాను చంపి ఎన్‌కౌంటర్ అని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి సమస్యలు తెలుసుకోవాలని కూనంనేని సూచించారు. ఇలా చంపడం సరికాదని.. అరెస్టు చేసి చట్టం ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే విచారణకు ఆదేశించాలని అన్నారు. దేవ్‌జీ కూడా పోలీసుల చెరలో ఉన్నట్లు తెలుస్తోందని.. అసలు పోలీసుల చెరలో ఎంతమంది ఉన్నారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 2026 మార్చి నాటికి మావోయిజం లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. ఇదేమైనా యుద్ధమా అని ఆయన ప్రశ్నించారు. దండకారణ్యంలో విలువైన ఖనిజ సంపద కోసమే ప్రభుత్వం మావోయిస్టులను హతమారుస్తుందని ఆరోపించారు. ఏకపక్ష కాల్పులను కూడా బండి సంజయ్ ఎన్‌కౌంటర్‌గా చెప్పడం దారుణమని మండిపడ్డారు. హింసను వీడి, శాంతియుత పరిష్కారాల దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని సూచించారు.

# వచ్చే దసరా నాటికి ఉప్పల్ కారిడార్

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,నవంబర్ 19(నేటి ఫోకస్ న్యూస్):



ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు 2026 దసరా నాటికి కచ్చితంగా పూర్తిచేస్తామని రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అందుకు అనుగుణంగా ఆర్‌అండ్‌బీ, నిర్మాణ సంస్థను మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న గతుకుల రోడ్డు మార్గంలో వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఇటీవల అధికారులతో సమీక్ష నిర్వహించి మంత్రి.. వెంటనే బీటీ రోడ్డు పనులు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు ఉప్పల్ – వరంగల్ మార్గంలో అధికారులు ఇప్పటికే బీటీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఉప్పల్ – వరంగల్ మార్గంలో ప్రయాణించే వారికి, మేడారం వెళ్లే భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. మొత్తం 5.5 కి.మీ గాను 1.5కి.మీ రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. మేడారం జాతర ప్రారంభమయ్యే నాటికి బీటీ రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం, రాజకీయాలకు అతీతంగా 2026 దసరా నాటికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ ప్రారంభిస్తామని పునరుద్ఘాటించారు.